ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G) ,
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు


జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 27-8-2025 సంపుటి : 1 సంచిక :75 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-





## సోపులు, షాంపూలతో
# గణపతి
### పామిడిలో రూ.25 వేల ఖర్చుతో తయారీ

వినాయక చవితి పండగ వచ్చేసింది. పూజలు చేసేందుకు వివిధ రకాల్లో విఘ్నేశ్వరుడి ప్రతిమలు మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. అనం తపురం జిల్లా పామిడిలో తయారు చేసిన వినాయకుడి విగ్రహం అందర్నీ ఆకట్టుకుంటోంది. సబ్బులు, షాంపూలతో ఈ విగ్రహాన్ని భిన్నంగా రూపొందించారు. సంతూర్, సింతాల్, లక్స్ సబ్బులతో పాటు శాంపూలు, కంఫర్ట్ ప్యాకెట్లను వినియోగించారు. సుమారు రూ.25 వేలు ఖర్చయినట్లు నిర్వాహకులు తెలిపారు.



## సీజన్‌లోనే
# రుణాలివ్వండి
### తర్వాత ఇచ్చినా రైతులకు ఉపయోగం లేదు


- ఇప్పటికే ఖరీఫ్ సగం గడిచిపోయింది
- సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి ముఖ్యం
- అందుకోసం బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు

'ఖరీఫ్ లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉంది. సీజన్ లోనే రుణాలిస్తే వారికి అండగా నిలిచి నట్లు ఉంటుంది. ఆఖరులో ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. సచివాల యంలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం ఇవాళ నిర్వహించారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై సీఎం సమీక్షించారు. 231 ఎస్ఎల్ బీసీ లో తీసుకున్న నిర్ణయా లపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై మాట్లాడారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎం ఈ పార్కుల ఏర్పాటులో బ్యాంకుల సహకారంపై చర్చించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీ సమావే శాల్లో రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలన్నారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇండికే టర్లు కూడా రోటీన్ గా మారుతు న్నాయని ఆయన పేర్కొన్నారు.

### రూ.94,666 కోట్ల రుణాలు మంజూరు

ఈ ఖరీఫ్ సీజన్లో రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యానికి జూన్ నాటికి రూ.94,666 కోట్ల మేర రుణాలను బ్యాంకులు ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్ల రుణం మంజూరు చేశాయి. విద్యారంగానికి రూ.252 కోట్లు, హౌసింగ్ కు రూ.1,146 కోట్లు ఇచ్చాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ.125 కోట్లు, స్వయం సహాయ సంఘాలకు రూ.5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ.3189 కోట్లు మంజూరు చేసినట్లు సమావేశంలో బ్యాంకు అధికారులు వివరించారు.

# మహోన్నత మానవతావాది మదర్ థెరిస్సా
### స్మరించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు


N Chandrababu Naidu @ncbn X.com

Translate post

కరుణ, ప్రేమ, సేవ వంటి మానవత్వపు సహజ గుణాలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని తన జీవితం ద్వారా తెలియజెప్పిన మహోన్నత మానవతావాది మదర్ థెరిసా జయంతి సందర్భంగా... పేదలు, రోగులు, అనాథలకు అమ్మగా అండగా నిలిచి సేవలందించిన ఆ కరుణామయి త్యాగనిరతిని స్మరించుకుందాం. ప్రజాసేవకు స్ఫూర్తిని పొందుదాం.



కరుణ, ప్రేమ, సేవ వంటి మానవత్వపు సహజ గుణాలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని తన జీవితం ద్వారా తెలియజెప్పిన మహోన్నత మాన వతావాది మదర్ థెరిస్సా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ సోషల్‌మీడియాలో ఒక ట్వీట్‌చేశారు. పేదలు, రోగులు, అనాథలకు అమ్మగా అండగా నిలిచి సేవలందించిన ఆ కరుణామయి త్యాగనిరతిని స్మరించుకుని, ప్రజాసేవకు స్ఫూర్తిని పొందుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు.


**జగన్ నివాళి**

భారతరత్న, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మదర్ థెరిస్సాకు వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్టు చేశారు. ప్రేమతో చేసిన చిన్న పనులు(సేవలు) కూడా ప్రపంచాన్ని మార్చగలవన్నారు. ఈ విషయాన్ని మదర్ థెరిసా జీవితం మనకు గుర్తు చేస్తుందని చెప్పారు. ఆమె సేవా మార్గాన్ని మనం గౌరవించాలని జగన్‌కోరారు.

# దుర్గమ్మ దర్శనానికి డ్రెస్కోడ్

- సంప్రదాయ దుస్తులతో వస్తేనే అనుమతి
- సెప్టెంబర్ 27 నుంచి అమలుకు నిర్ణయం

బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకు న్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు డ్రెస్కోడ్ అమల్లోకి రానుంది. ఈ మేరకు ఆ ఆలయ ఈవో శీనా నాయక్ అధికారిక ప్రకటన చేశారు. అభ్యంతరకర దుస్తులలో వచ్చే భక్తులకు దేవాలయంలోకి వచ్చేందుకు అనుమతి లేదన్నారు. సంప్రదాయ దుస్తులతో ఆలయానికి వస్తేనే ప్రవేశమని స్పష్టం చేశారు. ఆలయంలో మొబైల్ వాడకంపైనా నిషేధం విధించారు. భక్తులతో పాటు ఆలయ సిబ్బందికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేశారు. ఈ కొత్త నిబంధనలు వచ్చే నెల 27 నుంచి అమల్లోకి రానున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఇటీవల



అభ్యంతరకర దుస్తులు ధరించి ఆలయ ప్రాంగణంలో వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, వైరల వ్వడం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ సంప్రదాయాలకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించారు. ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే వారు కూడా ఆలయ ఆఫీ సులోనే ఫోన్లు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

# తల్లికి వందనం పెండింగ్ నిధులు విడుదల


- రూ. 325 కోట్లు మంజూరు చేస్తూ లోకేశ్ నిర్ణయం
- త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ



రాష్ట్రంలో తల్లికి వందనం పథకంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటినీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పరిష్కరించారు. ఈ మేరకు రూ.325 కోట్లను వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదే శించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు త్వరలోనే ఆర్థిక సహాయం అందనుంది. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదు రుచూస్తున్న లబ్దిదారులందరికీ త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# నిజమో కాదో తేల్చండి

- వంతారాలో అక్రమాలపై సుప్రీంకోర్టు ఆదేశం
- నలుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు



అనంత్ అంబానీకి చెందిన జంతు పున రావాస కేంద్రం వంతారాపై ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. అక్కడికి విదేశాల నుంచి జంతువులను అక్రమంగా తరలిస్తు న్నారనే విమర్శలు ఉన్నాయి. అలాగే ఏనుగు లను తీసుకురావడంతో చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు ఉన్నాయి.దీంతో పలు ఎన్జీవో లు, జంతు ప్రేమికులు సోష ల్ మీడియాలో చేసిన ఫిర్యాదుల ఆధారంగా దాఖలైన ప్రజా ప్రయోజన వాజ్యాలను సుప్రీంకోర్టు ఇవాళ విచారించింది. ఈ మేరకు మాజీ న్యాయమూర్తి చలమేశ్వర్ నేతృత్వంలో నలుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తూ విచారణకు ఆదేశించింది. వంతారాలో వాస్తవ పరిస్థితులను పరిశీలిం చాలని అప్పుడే ఆరోపణలు నిజమో కాదో తేలుతుందని పేర్కొన్నది.

AP DSC

# డీఎస్సీ అభ్యర్థులకు కాల్ లెటర్స్ రిలీజ్

- అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ అవకాశం
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆప్షన్ ఎనేబుల్

ఏపీ మెగా డీఎస్సీ అభ్య ర్థులకు సర్టిఫికెట్ వెరిఫికే షన్కోసం విద్యాశాఖ అధి కారులు కాల్ లెటర్స్పంపు తున్నారు. వ్యక్తిగత లాగిన్ లో వీటిని చూసుకోవచ్చు.

## తిరుపతి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు




**శ్రీకాళహస్తి,గాయత్రీ వార్తలు :** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పార్లమెంట్ కమిటీ, పార్లమెంట్ అనుబంధ కమిటీలు, రాష్ట్ర కమిటీకి ప్రతిపాదనలు పంపడానికి తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీ సభ్యులు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సవితగారు,ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామ రాజు గారు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్ గారుల ఆధ్వర్యంలో రేణిగుంటలోని పాత చెక్ పోస్ట్ వద్ద వున్న వై. కన్వెన్షనల్ హాల్ లోమంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటు స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు హాజరైయ్యారు. ఈ సమావేశంకు మాజీఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుతోపాటు పలువురు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనికిలు... డీ.ఏ.వో ప్రసాద్ రావు.




**శ్రీ కాళహస్తి,గాయత్రి వార్తలు:** పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆకస్మిక తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువులు పక్క దారి పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎరువులు అధిక ధరలకు విక్రయించ రాదన్నారు. అనంతరం దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ ఏ.డి.ఏ (పి పి), డి.ఎ.వో ఆఫీస్ తిరుపతి ధనంజయ రెడ్డి, మరియు ఏ.డి.ఏ రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి, ఏవో మమతారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ ని సత్కరించిన - తలపా దామోదరం రెడ్డి



**శ్రీ కాళహస్తి, గాయత్రి వార్తలు –** శ్రీకాళహస్తి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినటువంటి భవాని ప్రసాద్ గారిని దుశాలువతో సత్కరించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువ జన అధ్యక్షులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ప్రజలను నియంత్రించకూడదు: చంద్రబాబు

రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ – వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు



అంశం పైనా చర్చించారు."మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలి" అని చంద్రబాబు అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు: రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి(ఎఫ్35)', 'హిమగిరి(ఎఫ్34)'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం ఈ నౌకల సొంతం.

ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం"



# ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు: మంత్రి కొల్లు రవీంద్ర

డీఎస్సీ విజయవంతంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుతోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొల్లు స్పష్టంచేశారు."ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశారు. కూటమి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి యువతకు అండగా నిలిచింది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. నమ్మి ఓట్లు వేసిన యువతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది. అత్యుత్తమ విద్యా ప్రమాణాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో స్కూళ్లలో హాజరు శాతం పెరుగుతోంది. డీఎస్సీ విజయవంతం చేసినందుకు డీఎస్సీ అభ్యర్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా" అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సంచలన ప్రెస్ మీట్ కామెంట్స్...

**కావలి : గాయత్రి వార్తలు**

కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నా...వైసీపీ దిగజారుడు రాజకీయలు చేస్తూ ఆరోపణలు చేస్తున్నారు...ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వ అనుమతితో బ్లూ మెటల్ క్వారీని ఏర్పాటు చేసాం ఉదయగిరి నియోజకవర్గంలో నా కృషర్ ఉంది...

నేను టీడీపీకి కోటి విరాళం ఇచ్చానని 2023 ఏప్రిల్ లో నా క్వారీపై దాడి చేపించారు 143 కోట్ల రూపాయల పెనాల్టీ విధించారు, నేను హైకోర్టుని ఆశ్రయించా....మొదటి తీర్పులోనే అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హైకోర్టు చీవాట్లు పెట్టి నా క్వారీకి క్లీన్ చిట్ ఇచ్చారు...అప్పుడు క్లీన్ చిట్ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వంలోని మాజీ మంత్రి కాకాణి ఇప్పుడు అవినీతి చేస్తున్నా అంటున్నారు....పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రతాప్ రెడ్డి అసహ్యకరంగా రాజకీయాలు చేస్తున్నారు

నేను ఎక్కడ దందాలు చేసిఉన్నా నేను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్న....నా క్వారీకి ఎప్పుడు వెళ్లాలన్నానేను అనుమతి ఇస్తా....అలాంటిది తన నియోజకవర్గం కాకపోయినా నా క్వారీ వద్దకి ఇద్దరు రౌడీ షీటర్లని పంపించారు...వాళ్ళ చేతికి కత్తులు ఇచ్చి అడ్డొస్తే హతమార్చమని ప్రతాప్ రెడ్డి రౌడీ షీటర్లకి ప్రతి రెండు నిమాషాలకి ఒక సారి ఫోన్ చేశారు...86 రోజులు జైల్లో ఉండి బయటకి వచ్చి సిగ్గులేకుండా మా గురించి కాకాణి మాట్లాడుతున్నారు

ఉన్నవి లేనివి మాట్లాడడం కాకాణికి సరైంది కాదు...

అన్నవరంకి వస్తా అని కాకాణి అన్నారు... నేను ఆహ్వానిస్తున్నా...ముందు కావలి నుంచి ప్రారంభిద్దాం...మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలని ముందు చూపిస్తాం...ప్రతాప్ రెడ్డి నివాసం ప్రభుత్వ స్థలంలో ఉంది... నువ్ నిజమైన ప్రజాప్రతినిధివి అయితే అది ప్రభుత్వ స్థలం కాదని కాకాణి నిరూపించగలరా ....లిక్కర్ అమ్ముకున్న దాంట్లో కాకాణి, ప్రతాప్ రెడ్డిలు క్లాస్ మేట్స్ కాకాణికి, ప్రతాప్ రెడ్డికి నా గురించి మాట్లాడే అర్హత లేదు...నా క్వారీల్లో చిన్న పొరపాటు ఉన్నా ప్రజల నుంచి క్షమాపణ చేయడానికి సిద్ధంగా ఉన్న.... నా తప్పు నిరూపించకపోతే మీరు ఏమి చేస్తారో చెప్పండి...పోలీస్ స్టేషన్లో ఒక్క కేసు లేని క్లీన్ చిట్ ఉన్న వ్యక్తిని నేను, నా క్వారీపై డ్రోన్ కెమెరాలు ఎందుకు ఎగుర వేయాలి...ఉదయగిరి వైసీపీ నేతలు మాట్లాడలేదంటే మిమ్మల్ని మీ నేతలు ఎంత వ్యతిరేకిస్తున్నారో తెలుసుకోండి...ప్రభుత్వానికి టాక్సులు ఎగ్గొట్టే ప్రతాప్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు...2021 లో సుభాని అనే వ్యక్తి షేర్



మార్కెట్ పేరుతో వ్యాపారం స్టార్ట్ చేశారు ప్రతాప్ రెడ్డి నివాసంకి కూతవేటు దూరంలో ఆఫీస్ ఏర్పాటు చేస్తే ప్రతాప్ రెడ్డి అనుచరులు, పోలీసులు ప్రారంభించారు...3 కోట్ల రూపాయల ఎన్నికల చందా సుభాని ప్రతాప్ రెడ్డి కి ఇచ్చారు సుభాని మనీస్కామ్ ని బయటపెట్టింది నేను... మీ హయాంలో మనీస్కామ్ జరిగితే మా మీద ఆరోపణలు చేస్తున్నారు...అభివృద్ధి కోసం మేము ముందుకు వెళ్తున్నాము.... కానీ మీరు అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారు...గంజాయి అమ్మిన వ్యక్తి ప్రతాప్ రెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీలో లిక్కర్ దాచిన ఘనత మీదే...కాకాణి ఎస్వీ రంగారావు, ప్రతాప్ రెడ్డి కమల్ హాసన్ లా యాక్షన్లు చేస్తున్నారు...

మళ్ళీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు.... మీకు అంత సీన్ లేదు...మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టారు... మీ బాస్ జగన్ కి కూడా త్వరలో ఉంది....

# ఆ పింఛన్ల కొనసాగింపుపై కీలక ఆదేశాలు..

తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్నవారందరికీ పెన్షన్లు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. దీంతో అంతకముందు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకున్నట్లు, పెన్షన్ కొనసాగిస్తున్నామంటూ దివ్యాంగులకు ఏపీ సెర్ప్ నుంచి మెజేస్‌లు వచ్చాయి.

అర్హులైన వారందరి పింఛన్లు కొనసాగించాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో 18 వేల మందికి పెన్షన్ నిలిపేయడంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అర్హత ఉన్న పెన్షన్లను తొలగించేందుకు నోటీసులు ఇచ్చారని ఏబీఎన్ లో కథనాలు వెలువడ్డాయి. తమ పెన్షన్ నిలిపేశారంటూ పెద్దఎత్తున ఏబీఎన్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. వచ్చిన నోటీసులను కూడా ఏబీఎన్‌కు పంపించారు. దీనిపై ఏబీఎన్, ఆంధ్రజ్యోతిలో కథనాలు ప్రసారమయ్యాయి. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వైకల్యం ఉంటే వారికి అధికారులు తాత్కాలిక దివ్యాంగుల సర్టిఫికేట్ ఇచ్చారు. 18 సంవత్సరాలలోపు శరీరంలో మార్పులు వస్తాయని.. అందువల్ల వారికి తాత్కాలిక సర్టిఫికెట్ ఇవ్వాలన్న కేంద్ర మార్గదర్శక సూత్రాల ప్రకారం తాత్కాలిక సర్టిపికేట్ ఇచ్చిన 18 వేల మందికి అధికారులు పెన్షన్లు నిలిపివేశారు.ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేయడంతో దివ్యాంగులు గగ్గోలు పెట్టారు. ఏబీఎన్ కథనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకున్నారు. తాత్కాలిక సర్టిఫికెట్లు ఉన్నవారందరికీ పెన్షన్లు కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అంతకముందు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకున్నట్లు, పెన్షన్ కొనసాగిస్తున్నామంటూ దివ్యాంగులకు ఏపీ సెర్ప్ నుంచి మెజేస్‌లు వచ్చాయి. పెన్షన్ తొలగింపునకు నోటీసులు ఇచ్చిన 80 వేలమందిలోనూ అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలన్న ఏబీఎన్




ఆంధ్రజ్యోతి కథనాలతో సీఎం ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి స్వయంగా పరిశీలిస్తున్నామని, నిజంగా అర్హులైతే వారి పెన్షన్‌ను పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నాన్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ప్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# చిత్రనిర్మాణరంగంలోకి జయం రవి

## రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం



ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయాసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రిటిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.


# కెరీర్‌లో అందుకే గ్యాప్ వచ్చింది: ఉదయభాను

చాలా రోజుల తర్వాత 'త్రిబాణధారి బార్బరిక్'తో మరోసారి స్క్రీన్‌పై మ్యాజిక్ చూపేందుకు నటి ఉదయభాను సిద్ధమయ్యారు. సత్యరాజ్‌తో కలిసి ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రమిది. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఈ సినిమా విశేషాలతో పాటు తన కెరీర్ గురించి ఉదయభాను పంచుకున్నారు.

"ఇన్ని రోజులు మంచి పాత్రలు, స్క్రిప్ట్ వినగానే ఓకే చెప్పాలి అనిపించే కథలు రాలేదు. కొన్ని సినిమాల్లో అవకాశం వచ్చింది. కానీ, వాటిల్లో కొన్ని సన్నివేశాలు నచ్చక రిజెక్ట్ చేశాను. అందుకే గ్యాప్ వచ్చింది. 'త్రిబాణధారి బార్బరిక్' నెరేషన్ చేసేటప్పుడే కళ్లకు కట్టినట్లు చూపించారు. డైరెక్టర్ శ్రీవత్స స్పెషల్ ఎఫెక్ట్‌లతో సహా వివరించారు. వెంటనే ఓకే చెప్పా. ఇందులో ఎన్నో ట్విస్ట్‌లు ఉన్నాయి. నేను గతంలో కొన్ని షోలకు వ్యాఖ్యాతగా వ్యవహరించాను. ఆ కార్యక్రమంలో పురాణాలపై ఎన్నో ప్రశ్నలే వచ్చేవి. అప్పటి నుంచే నాకు ఆసక్తి వచ్చింది" అని చెప్పారు.

నాకు ఇలాంటి చిత్రాలంటే ఇష్టం: దర్శకుడు మారుతి

"నేను ఎక్కువగా ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాలు చేస్తుంటాను. కానీ, నాకు ఇలాంటి సినిమాలంటే ఇష్టం. అందుకే ఈ చిత్రానికి నాకు తోచిన సలహాలు ఇచ్చాను. 'త్రిబాణధారి బార్బరిక్'లో ఫస్ట్‌హాఫ్‌లో వచ్చే ప్రశ్నలన్నింటికీ సెకండ్ హాఫ్‌లో సమాధానాలు ఇస్తూ వెళ్లారు. థ్రిల్లర్ మూవీస్‌ను ఇష్టపడే వాళ్లకు ఈ చిత్రం కచ్చితంగా నచ్చుతుంది. మలయాళ ప్రేక్షకులను సైతం ఇది ఆకట్టుకుంటుంది. టీమ్‌కు మంచి పేరు తెస్తుంది" అని మారుతి చెప్పారు.




# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం






టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.

# నాపై కోపం ఉంటే అలా రాయండి.. కానీ: నారా రోహిత్

నారా రోహిత్ ప్రధాన పాత్రలో వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం సుందరకాండ. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో రోహిత్ మాట్లాడుతూ సినిమా వెనక ఎంతోమంది కష్టం ఉంటుందన్నారు.

"ఈ సినిమా షూటింగ్ డేస్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. దర్శకుడు వెంకటేశ్ కారణంగానే 'సుందరకాండ' ఇంత అద్భుతంగా వచ్చింది. ఒక డైరెక్టర్, హీరోను నమ్మి ఎన్ని రోజులు అతనితో ఉంటాడో నాకు తెలియదు.. కానీ, ఈ సినిమా కోసం వెంకీ మాత్రం నాతో 6 ఏళ్లు కలిసి ప్రయాణం చేశారు. ఇది కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకం ఉంది. ఇది 27న మీ ముందుకు వస్తుంది. చాలామంది నాపై కోపంతో పోస్ట్‌లు పెట్టేస్తుంటారు. వాళ్లకు నేను నచ్చకపోవడానికి ఎన్నో కారణాలు ఉండొచ్చు. కానీ, సినిమా అంటే నేను ఒక్కడినే కాదు.. దానివెనక ఎంతోమంది ఉంటారు. వాళ్ల కష్టం దాగి ఉంటుంది. నా మీద కోపం ఉంటే సినిమా నచ్చలేదని రాయండి ఫర్వాలేదు. కాకపోతే నిజంగా థియేటర్‌కు వెళ్లి చూసి నచ్చితేనే సపోర్ట్ చేయండి. నచ్చకపోతే మీకు నచ్చింది రాయండి. ఏది రాసినా సినిమా చూశాకే రాయండి. అదొక్కటే నేను అడుగుతున్నాను" అని రోహిత్ అన్నారు.

ఇక మంచు మనోజ్ మాట్లాడుతూ.. "సుందరకాండ' కోసం వెంకటేశ్ ఎంతో కష్టపడ్డాడు. రోహిత్ కూడా 'భైరవం' సెట్‌లో ఎప్పుడూ దీని గురించే మాట్లాడుతూ ఉండేవాడు. సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అంత సులభం కాదు. దానివెనక ఎంతోమంది శ్రమ ఉంటుంది. దూరపు కొండలు నునుపు అంటుంటారు కదా.. దాన్ని నేను బాగా నమ్ముతాను. దూరం నుంచి చూసేవారంతా ఈ ఇండస్ట్రీలో పనిచేసే వారిని 'సినిమా వాళ్లులే' అని ఈజీగా అనేస్తారు. దానివెనక ఎన్నో త్యాగాలు, మరెన్నో ఒడుదొడుకులు ఉంటాయి. వాటిని దాటుకొని రాగలిగితేనే ఈ రోజు ఈ స్థాయికి వస్తాం. రోహిత్ మొదటినుంచి భిన్నమైన కథలు ఎంచుకుంటుంటారు. ఏ సపోర్ట్ లేకుండా సొంతంగా ఈ స్థాయికి వచ్చారంటే అది సామాన్యమైన విషయం కాదు. ఇక శ్రీదేవి, నేను చిన్నప్పటి నుంచి కలిసి పెరిగాం. చెన్నైలో పెద్ద రౌడీ తను. నన్ను సరదాగా ర్యాగింగ్ చేసేది" అని చెప్పారు.